క్లుప్తంగా

నేడు వై.పాలెంలో మంత్రి సురేష్ పర్యటన

యర్రగొండపాలెం: రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం యర్రగొండపాలెంలో పర్యటిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్నఓబులరెడ్డి తెలిపారు. స్థానిక బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం ఆడిటోరియంలో సచివాలయ పరిధిలో ప్రతిపాదిత కన్వీనర్లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో మంత్రి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

నేడు పెన్షనర్స్ డే

● హాజరుకానున్న మంత్రి సురేష్

మార్కాపురం టౌన్: పెన్షనర్స్ డే సందర్భంగా పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగే కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆల్‌ఫ్రెడ్ హాజరవుతారని అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఐ.బాలసుబ్బారావు, జయరావు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లను సన్మానిస్తామన్నారు.

జేసీని కలిసిన జంకె



జేసీతో మాట్లాడుతున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం టౌన్: జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌ను ఒంగోలులోని ఆయన చాంబర్‌లో సోమవారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి కలిశారు. మార్కాపురం ప్రాంత అభివృద్ధికి సహకరించాలని జేసీని కోరారు.

నేడు ఆర్గానిక్ ఉత్పత్తుల విక్రయం

తాళ్లూరు: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆర్గానిక్ ఉత్పత్తుల అమ్మకం మేళా నిర్వహించనున్నట్లు వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు తెలిపారు. ప్రకృతి సాగులో పండించిన రైతులు తమ పంటలను ఈ మేళాలో అమ్ముకోవచ్చని చెప్పారు. వినియోగదారులు రసాయనిక ఎరువులు, పురుగుమందులు చల్లకుండా పంచిండిన ఆరోగ్యకర ఉత్పత్తులు మేళాలో అందుబాటులో ఉంటాయని, కొనుగోలు చేసి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని వ్యవసాయాధికారి కోరారు.

12న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని శ్రీవివేకానంద కాలేజీలో 1983–88 సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థులకు 12వ తేదీ పట్టణంలోని శారదా టవర్స్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సమావేశ నిర్వాహకుడు తులసిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అందరూ హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

19న వేమన పద్య పఠనం పోటీలు

పొదిలి: ప్రజాకవి వేమన జయంతిని పురస్కరించుకుని ఈనెల 19వ తేదీన వేమన పద్య పఠనం పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి, కార్యనిర్వాహకులు కల్లం సుబ్బారెడ్డి, కరీముల్లా బేగ్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. 3–5 తరగతులు సబ్ జూనియర్స్, 6–8 జూనియర్స్, 9–10 సబ్ సీనియర్స్, 11–12 సీనియర్స్ విభాగాలుగా పోటీలు జరుగుతాయని తెలిపారు.18న పాఠశాలల స్థాయిలో, 19న మండల స్థాయిలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోటీల్లో బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు 6300721507, 6305691668 నంబర్లను సంప్రదించాలని కోరారు.

జగనన్న పాదయాత్ర చారిత్రాత్మకం



మార్కాపురంలో వైఎస్సార్‌కు నేతల నివాళి



వై.పాలెంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



బేస్తవారిపేటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

మార్కాపురం: ప్రజా సంకల్పయాత్రలో ప్రజల కష్టాలను చూసి అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్లలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి వారి మనస్సుల్లో నిలిచిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళికృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్‌లు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర చేపట్టి సోమవారానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని పాతబస్టాండ్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని నవరత్నాల పథకాలను అమలు చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచాడన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వైస్ చైర్మన్ 2 అంజమ్మ శ్రీనివాసులు, ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, మండల అధ్యక్షుడు బొగ్గురవి చెన్నారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు బుశెట్టి నాగేశ్వరరావు, నగేష్, సిరాజ్, దొడ్డా భాగ్యలక్ష్మి, కొత్త కృష్ణ, షెక్షావలి, నికరంపల్లి ఎంపీటీసీ వేమారెడ్డి, గొట్టం సూర్యనారాయణరెడ్డి, రోజ్‌లిడియా, నాయకులు పాల్గొన్నారు.

తర్లుపాడు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తర్లుపాడులో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. సర్పంచ్ పి.వరాలు, కో ఆప్షన్ మెంబర్ అక్బర్‌అలీ, రమణయ్య, హరి, కార్యకర్తల పాల్గొన్నారు.

పొదిలిరూరల్: జగనన్న చేపట్టిన పాదయాత్ర చరిత్ర సృష్టించిందని మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు డి. శ్రీనివాసరెడ్డి, నూర్జమాన్‌బేగం అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రజా సంకల్ప యాత్ర నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. తొలుత విశ్వనాథపురం, పెద్దబస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత పొదిలి–దర్శి రోడ్డులోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. నాయకులు వినోద్, ముల్లా హసన్‌వలి, జాకీర్, ఫిరోజ్, పేరం కొదండ రామిరెడ్డి, రెడ్డెబోయిన వెంకటేశ్వర్లు, చేరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పాలన

బేస్తవారిపేట: గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొల్లా బాలిరెడ్డి అన్నారు. స్థానిక జంక్షన్‌లో ప్రజా సంకల్పయాత్ర నిర్వహించి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు, కేక్‌కట్ చేశారు. పాదయాత్రలో పేదల కష్టాలను దగ్గర నుంచి చూసిన జగనన్న పేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఖాజామీయా, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, చెట్టిచర్ల సర్పంచ్ పోతుల కృష్ణారెడ్డి, బేస్తవారిపేట సర్పంచ్ తండ్రి బుద్దుల ప్రేమానంద్, ఉప సర్పంచ్ మట్టా రమేష్, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ధర్మకర్త బొంతల లక్ష్మణ్ స్వామి గుప్తా, నాయకులు పీ ఈశ్వరరెడ్డి, దగ్గుబాటి చిన్న రంగయ్య, భీమయ్యయాదవ్, సచివాలయ కన్వీనర్ పాల్గొన్నారు.

నవరత్నాలతోనే పేదల అభ్యున్నతి

పుల్లలచెరువు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన నవరత్నాల పథకాలతోనే రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధి జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు రాష్ట్రంలో పేదల సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టి సోమవారానికి నాలుగేళ్లు పూర్తి కావడంతో రాష్ట్ర పార్టీ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, అనంతరం వైఎస్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాగ్యానాయక్, ఎంపీటీసీ రాములు, జిల్లా కార్యవర్గసభ్యుడు కోటిరెడ్డి, మహిళా అధ్యక్షులు సావిత్రి, రవణమ్మ, నాయకులు జానకిరఘు, కాశయ్య, సుందరరావు, బాజీ, శ్రీనివాసరెడ్డి, రవి, వెంకటేశ్వర్లు, ఎస్టీ నాయకుడు లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పాలనలో సమ న్యాయం

యర్రగొండపాలెం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత సార్వత్రిక ఎన్నికల ముందు చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి నాలుగేళ్లయిన సందర్భంగా సోమవారం వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. వైపాలెం పంచాయతీ కార్యాలయం ఆవరణలో మండల పార్టీ అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నారని కొనియాడారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎం.ఆదిశేషు, కో ఆప్షన్ సభ్యుడు కె.విజయకుమార్, సర్పంచ్‌లు ఆర్.అరుణాబాయి, డి.సుబ్బారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ జబీవుల్లా, సొసైటీ అధ్యక్షుడు ఎం.వెంకటరెడ్డి, వైఎస్సార్ క్రీడా వికాస కేంద్రం అధ్యక్షుడు ఎస్.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: త్రిపురాంతకంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో త్రిపురాంతకం ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ పద్మజ మల్లికార్జున్, వైస్ ఎంపీపీ రిబ్కమ్మ, పార్టీ నాయకులు యల్లారెడ్డి, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, శంభిరెడ్డి, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయురాలు ఫాతిమా



మార్కాపురంలో ఫాతిమాకు నివాళులర్పిస్తున్న నాయకులు



వై.పాలెంలో ఫాతిమాకు నివాళులర్పిస్తున్న ఎంఈఓ ఆంజనేయులు

మార్కాపురం: దేశంలోనే మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా అని బీసీ జనసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటి, ఈబీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం బీసీ భవన్‌లో ఫాతిమా జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. అప్పట్లో జ్యోతిరావు, సావిత్రిభాయి పూలేతో కలిసి ఫాతిమా అక్షరాస్యత కోసం కృషి చేశారన్నారు. ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కే రజాక్‌బాబు, సంఘం నాయకులు కెపి రాజ్ కుమార్, ఎస్‌కె కాశిం, రసూల్, గౌస్ మోహిద్దీన్, పఠాన్ హుస్సేన్ ఖాన్, బొర్రి చిన్నవెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు.

తొలి ముస్లిం టీచర్ ఫాతిమాకు నివాళి

యర్రగొండపాలెం: భారతదేశ తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే ముఖ్య అనుచరురాలు షేక్ ఫాతిమా 192వ జయంతిని సోమవారం స్థానిక ఉర్దూ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ పి.ఆంజనేయులు మాట్లాడుతూ.. మహిళల విద్య కోసం సావిత్రి బాయిపూలే చేస్తున్న ఉద్యమానికి ఫాతిమా అండగా ఉండటమే కాకుండా తన ఇంటిని పాఠశాలగా మార్చి ఆడపిల్లల చదువులకు పునాది వేసిన మహానుభావురాలని కొనియాడారు. ఈ సందర్భంగా నలుగురు మహిళా ఉపాధ్యాయులను సన్మానించి, 150 మంది విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ముందుగా ఫాతిమా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు ఇస్మాయిల్, పాఠశాల ఇన్‌చార్జి మంజుల, ఎస్‌ఎంఆర్ అండ్ సన్స్ ఫౌండేషన్ చైర్మన్ సయ్యద్ జబీవుల్లా, పీఎంసీ చైర్మన్ రహ్మతుల్లా, మాజీ చైర్మన్ మొగల్ గుల్షన్ బేగ్, పండరినాథ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట మహేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర వ్యవసాయ పద్ధతులు పాటించాలి



సుస్థిర వ్యవసాయ పద్ధతులు వివరిస్తున్న శాస్త్రవేత్త

దర్శి: వ్యవసాయ సుస్థిర పద్ధతులు పాటించి రైతులు నాణ్యమైన పంటలు పండించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎస్‌వీవీఎస్ దుర్గాప్రసాద్ సూచించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం సుస్థిర వ్యవసాయ పద్ధతులపై మార్కాపురం, కొనకనమిట్ల, పెదారవీడు, దొనకొండ మండలాల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్, ఐటీసీ, ఎంఎస్‌కే సహకారంతో నిర్వహించారు. రైతులకు సుస్థిర వ్యవసాయ పద్ధతులు వివరించారు. వివిధ విభాగాల శాస్త్రవేత్తలు వ్యవసాయ, వాతావరణ, పశుసంవర్ధక అంశాలపై క్లుప్తంగా వివరించారు. అనంతరం వివిధ ప్రదర్శన క్షేత్రాలను రైతులకు చూపించి వివరించారు. శాస్త్రవేత్తలు ఎం.ఉషా, టి.వెంకటేశ్వరరెడ్డి, ఎస్. లీలాకృష్ణ, ఆర్.కాశీవిశ్వనాథ్, ఎస్‌ఎస్‌జీఎస్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్లు పి.జాన్, సీహెచ్ రవి, డి.గోపాల్ పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి

ముండ్లమూరు: మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్‌కార్డు ఉన్న కూలీలకు పనులు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏపీఓ చిన కొండయ్య సూచించారు. స్థానిక ఆ సంస్థ కార్యాలయంలో సోమవారం ఆయన సిబ్బందితో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ పనులు కోసం ఎదురు చూసే ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. నూతనంగా జాబ్‌కార్డు పొందిన వారికి మంగళవారం నుంచి పనులు కల్పించేందుకు క్షేత్ర సహాయకులను సిద్ధం చేయాలన్నారు. గతంలో ఎంపిక చేసిన పనుల వద్ద కూలీలకు పనులు చూపించాలన్నారు. ఇప్పటికే వంద రోజుల పనులు పూర్తి చేసిన వారిని మినహాయించి మిగిలిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాంకేతిక సహాయకులు షాలేము, అశోక్, సుధాకర్, మాలకొండారెడ్డి, రూతమ్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో యోగితాత ఆరాధన



స్వామివారి సమాధి, చిత్రపటం

కురిచేడు: మండలంలోని పొట్లపాడులో వేంచేసి ఉన్న శ్రీ గుత్తికొండ రామయోగితాత ఆరాధన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి స్వామి వారికి మహిళలు పొంగళ్లు చేసి నివేదించి మొక్కులు తీర్చుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్నదానం, తాగునీటి వసతిని ఆలయ నిర్వాహకులు కల్పించారు. సోమవారం రాత్రికి భక్తుల సౌకర్యార్థం 4 విద్యుత్ ప్రభలు నిర్మించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున స్వామి వారి ఉత్సవమూర్తికి రథోత్సవం చేశారు. మంగళవారం త్రిపురసుందరీ దేవికి మొక్కులు తీర్చుకుంటారు. బుధవారం గురుపూజోత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయి.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

తర్లుపాడు: మండలంలోని చెన్నారెడ్డిపల్లి, తర్లుపాడు, గానుగపెంట గ్రామాల్లో వృద్ధులకు రెన్యూ పవర్ కంపెనీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కుందురు సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పుణ్యవతమ్మ, సర్పంచ్ బాలయ్య పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

మీర్జపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వైఎస్సార్ సీపీ నాయకులు డి.కృష్ణారెడ్డి, డి.భాస్కర్‌రెడ్డి, ఎస్.వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో చార్జబుల్ మైక్‌సెట్ అందజేశారు.

స్పందనలో అర్జీల స్వీకరణ



అర్జీలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ మాధవన్

మార్కాపురం టౌన్: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి అర్జీలను సబ్ కలెక్టర్ సేధూ మాధవన్ సోమవారం స్వీకరించారు. ఇందిరమ్మ కాలనీ ఫేజ్–2లో మౌలిక వసతులు కల్పించాలని కాలనీవాసులు, బీజేపీ నాయకులు కృష్ణారావు, రాజా, శ్రీకాంత్, కరీం బాషాలు అర్జీలు ఇచ్చారు. కాలనీలో సీసీ రోడ్లు వేయాలని, తాగునీటి సౌకర్యం, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. మార్కాపురం పట్టణానికి చెందిన కె.బాలమ్మ తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరింది. పుల్లలచెరువుకు చెందిన ఎం.వెంకటేశ్వర్లు తన పొలాన్ని వేరే వారి పేరుపైన ఆన్‌లైన్ చేశారని, ఆ పొలాన్ని మళ్లీ తన పేరుపై మార్చాలని కోరారు. హౌసింగ్ డీఈ పవన్ కుమార్, ఏఓ ఉమారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



భోజనం రుచి చూస్తున్న అధికారులు

దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లి జెడ్పీ, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీఓ వి.వసంతరావు నాయక్, మండల విద్యాధికారి ఎస్.సాంబశివరావులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన భోజనాన్ని రుచి చూశారు. కుకింగ్ నిర్వాహకులకు సూచనలు, సలహాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తయారు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు.

సచివాలయం తనిఖీ

గంగదేవిపల్లి సచివాలయాన్ని ఎంపీడీఓ వసంతరావునాయక్ పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలన్నారు. ప్రజలు పని కోసం సచివాలయానికి వస్తే చేసి పెట్టాలన్నారు. ఆరోపణలు వస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ హెచ్చరించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి పి.యల్లాబాబు ఉన్నారు.

వైద్యాధికారి ఖాదర్ మస్తాన్‌బీకి అవార్డు



వైద్యాధికారికి ప్రశంసపత్రం అందిస్తున్న కలెక్టర్

తాళ్లూరు: ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం ప్రజలకు చేరువ చేయడంలో ఉత్తమ ప్రతిభ చాటినందుకు తాళ్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి షేక్ ఖాదర్ మస్తాన్‌బీ ఉత్తమ అవార్డు పొందారు. ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా ఆమె ప్రశంస పత్రం సోమవారం అందుకున్నారు. మన్నేపల్లి పంచాయతీ పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యసేవలు చక్కగా నిర్వర్తించినందుకు జిల్లా వైద్యశాఖ గుర్తించి ఆమెను ఈ వార్డుకు ఎంపిక చేశారు. ఉత్తమ అవార్డు పొందిన వైద్యాధికారి ఖాదర్ మస్తాన్‌బీని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఎంఎస్‌పీ నాగార్జునరెడ్డి, సర్పంచ్‌లు మేకల చార్లెస్ సర్జన్, మంచాల వెంకటేశ్వరరెడ్డి, వలి, సొసైటీ చైర్మన్ వలాసారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రమణారెడ్డిలు, ఆరోగ్య సిబ్బంది అభినందించారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

పుల్లలచెరువు: పుల్లలచెరువు మండలంలోని పలు గ్రామాల్లో మార్కాపురం విద్యుత్‌శాఖ డీఈ ఆధ్వర్యంలో సోమవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ కార్యాలయంలో డీఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ అక్రమంగా వాడుతున్న వారిని గుర్తించి వారికి జరిమానాలు విధించామని చెప్పారు. మండలంలో మొత్తం 1735 సర్వీసులు తనిఖీ చేయగా అందులో అదనపు లోడు వాడుతున్న 26 మందిని గుర్తించి రూ.62,400, అక్రమంగా విద్యుత్ వాడుతున్న 46 మందికి రూ.85 వేలు, మీటర్ ఉండి అక్రమంగా విద్యుత్ వాడుతున్న 8 మందికి రూ.43 వేలు జరిమానా విధించారని అన్నారు. మొత్తం 80 మంది పట్టుపడగా రూ.1,47,000 జరిమానా విధించి త్వరలోనే నోటీసులు అందజేస్తామని చెప్పారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా విద్యుత్ వాడుతున్నట్లుగా ఉంటే తమ సిబ్బందికి తెలియచేయాలన్నారు. తనిఖీల్లో ఈఈ హైమావతి, విజిలెన్స్ ఎఈ శ్రీనివాసరావు, ఏడీఈ రాఘవేంద్రరావు, సియానాయక్, ఏఈ చంద్రశేఖర్, సబ్‌ఇంజినీర్ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లమలలో బొలెరో వాహనం బోల్తా

గిద్దలూరు రూరల్: మండల పరిధి దిగువమెట్ట గ్రామ సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో అరటిలోడుతో వెళ్తున్న బొలెరో వాహనం ప్రమాదవశాత్తు బోల్తా కొట్టింది. నంద్యాల నుంచి గిద్దలూరు వైపు వస్తున్న బొలెరో వాహనం ప్రమాదవశాత్తు బోల్తాపడింది. బొలెరో వాహనం రోడ్డుకు అడ్డంగా పడటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలం వద్దకు చేరుకుని ట్రాఫిక్ సమస్య పరిష్కరించారు. ఈ ప్రమాదంలో బొలెరో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

క్లుప్తంగా...

విద్యార్థులకు రక్త పరీక్షలు

అర్థవీడు (కంభం): ఎన్‌ఎస్‌ఎస్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శివలక్ష్మమ్మ మాట్లాడుతూ హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం వలన రక్తహీనత కలుగుతుందన్నారు. విద్యార్థినులు మంచిపోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ జీవన్‌రెడ్డి, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

వివాదాస్పద భూమిని సాగుకు ఇవ్వొద్దు

ముండ్లమూరు: మండలంలోని మారెళ్ల రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 595లో మూడు ఎకరాల భూమి వివాదాస్పదంగా ఉన్నందున ఆ భూమిని సాగు భూమిగా ఇవ్వొద్దని వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఇళ్ల స్థలాలకు కేటాయించాల్సిన భూమిని సాగు భూమిగా మార్చవద్దని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు యాకోబు, ఇర్మియా, శింగయ్య, రామస్వామి ఉన్నారు.

స్పందన అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

ముండ్లమూరు: ప్రజల నుంచి స్వీకరించిన స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఉషారాణి సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులతో ఆమె స్పందన అర్జీలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సోమవారం వచ్చిన స్పందన అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై వివరాలు తెలియజేయాలన్నారు.

12న స్వామి వివేకానంద జయంతి వేడుకలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని రామక్రిష్ణ ధ్యాన మందిరం ఆవరణలో ఈ నెల 12 వ తేదీ స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు రామకృష్ణ భక్త బృందం అధ్యక్షుడు పి.హనుమంతారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వెల్లుపల్లె గ్రామంలోని రామకృష్ణ ధ్యాన మందిరం ఆవరణలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు జరుగుతాయని నిర్వాహకుడు కాశిరెడ్డి తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాల్సిందిగా వారు కోరారు.

ఈ-క్రాప్ నమోదు వేగవంతం చేయాలి

పెద్దారవీడు: రబీలో సాగు చేసిన వివిధ పంటలకు సంబంధించి ఈ–క్రాప్ వేగవంతం చేయాలని వ్యవసాయాధికారి బుజ్జిబాయి సూచించారు. మండలంలో బద్వీడుచెర్లోపల్లె, సానికవరం రైతు భరోసా కేంద్రాల పరిధిలో పంట నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. ఈ నెల 12వ తేదీలోగా పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో వీఏఏ, వీఆర్వో, సర్వేయర్లు సమష్టిగా పనిచేసి పంట నమోదు చేయాలని, పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. రబీ సీజన్లో మండలంలో 60 శాతం మాత్రమే పంట నమోదు జరిగిందని, ఇంకా ఎవరైనా చేయించుకోని వారు ఉంటే వెంటనే చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వో ఆవుల వెంగళరెడ్డి, పీఎస్ కుమారి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

ఆధార్ సేవలు వినియోగించుకోవాలి

కొమరోలు: ఆధార్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీపీ కామూరి అమూల్య తెలిపారు. మండలంలోని తాటిచెర్ల గ్రామ సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో మండల కేంద్రాలకు వెళ్లి ఆధార్‌ను తీయించుకునే వారని, ప్రస్తుత ప్రభుత్వంలో ప్రతి గ్రామ సచివాలయంలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రతి ఒక్కరూ స్థానికంగానే ఆధార్ కేంద్రాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో తాటిచెర్ల ఎంపీటీసీ కామూరి శ్రీనివాసరెడ్డి, గ్రామసర్పంచ్ రంగమ్మ, గ్రామసచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

అర్థవీడు (కంభం): ఎరువులు, పురుగుమందుల దుకాణదారులు రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని వ్యవసాయాధికారి మహమ్మద్ సూచించారు. అర్థవీడు మండలంలోని పాపినేని గ్రామంలోని ఎరువుల దుకాణాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. రిజిస్టర్లు, నిల్వ ఉన్న మందులను పరిశీలించారు. ఎమ్మార్పీ ధరల పట్టికలను బ్లాక్ బోర్డులో వివరంగా నమోదు చేయాలన్నారు. అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.